# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

ఆదివారం 09, ఫిబ్రవరి 2025 పేజీలు - 8




## ప్రజావాణి రద్దు

భువనగిరి, మేజర్‌న్యూస్ : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని, ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

## ఆంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలో గల గోపాలపురంలో వేంచేసియున్న ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయ అర్చకులు అలహరి నరసింహా చార్యులు, ముడుంబై అన్వేష్‌కుమారచార్యులు ఆంజనేయస్వామివారికి మాన్యసూక్త మంత్రంతో అభిషేకం, సింధూరంలో అలంకరించి నాగవల్లి దళాలతో సహస్రనామార్చన పూజలు నిర్వహించి స్వామివారికి అరటి పండ్లను, పులిహోర ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు.ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం, భక్తులకు తీర్ధప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్చకులు ఈవో టివి చలపతి, గురునాథం, కామి శెట్టి సీతారావమ్మ, సందీప్‌రెడ్డి, నాగరాజు, భక్తులు జగన్నాధం, నాగరాజు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలను నియమ నిబంధనలు పాటించాలి

### జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, సెక్టార్ ఆఫీసర్స్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటును ఎలా రికార్డు చేయాలో, ఓటు హక్కు వినియోగించుకునేవారి వివరాలు ఎలా నమోదు చేయాలో, తదితర విధి విధానాలు పిపిటి ద్వారా ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, సెక్టార్ ఆఫీసర్స్‌కు అవగాహన కల్పించడం జరిగింది.ఎన్నికల నిబంధనలు పాటిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాలు వద్ద ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కోనున్నారని,దానికి అనుగుణంగా ఎనిక్కల సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా లెవల్ మానిటరింగ్



ట్రైనర్స్ (డిఎల్‌ఎంటి) కడారి నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, పి.ఓలు, ఏ.పి.ఓలు, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జగిని టెక్స్ టైల్స్ వారి

## "ఆలివ్స్ డెంటల్ వరల్డ్" ప్రధమ వార్షికోత్సవం






నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : జగిని టెక్స్ టైల్స్ వారి "ఆలివ్స్ డెంటల్ వరల్డ్" ప్రధమ వార్షికోత్సవములో పాల్గొన్న శాసనమండలి చైర్మన్ జగిని వారి "ఆలివ్స్ డెంటల్ వరల్డ్ " ప్రధమ వార్షికోత్సవము హైదరాబాద్ మాదాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన మండలి చైర్మన్ జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్లో సందర్శించినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో ఆలీవ్ డెంటల్ వారు కొత్త టెక్నాలజీ మిషనరీతో ట్రీట్మెంట్ చాలా చక్కగా, మంచి అనుభవం గల డాక్టర్లతో దంత వైద్య శాల నడిపిస్తున్నారని ఇంకా చాలా అభివృద్ధి చెందాలని భగవంతుని ఆశీస్సులు ఉండాలని తెలిపారు.

## ఫిబ్రవరి 10న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

కోదాడ, మేజర్‌న్యూస్ : కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ ఫిబ్రవరి 10న హైదరాబాదులో జరిగే మహాధర్నాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. శనివారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవనంలో జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 2025- 26 బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైందని, కేవలం కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్‌గా ఉందని విమర్శించారు. ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాలలో వేలాదిమంది ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ బడ్జెట్ వలన ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీసం నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని వారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ఆ చట్టానికి నిధులు కోత విధించింది అని అన్నారు. గ్రామీణ. పట్టణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు, మహిళా సంఘం నాయకురాలు కుక్క డప్పు నళిని, పట్టణ కమిటీ సభ్యులు దాసరి శీను, గొర్రె ముచ్చు మరియన్న, రైతు సంఘం నాయకులు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళాశాల విద్యార్థులు

## సౌత్ జోన్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్స్‌కు ఎంపిక

వివరాలు 8లో

# పెద్దగట్టు జాతర పోస్టర్ ఆవిష్కరణ



చివ్వెంల, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతర పెద్దగట్టు గోడ పత్రికలను పెద్దగట్టు ధర్మకర్తల మండలి చైర్మన్ పోలెబోయిన నర్సయ్య యాదవ్ ఆవిష్కరించారు. శనివారంపెద్దగట్టు లింగమంతుల స్వామి దేవాలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కరపత్రికలు, గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. యాదవ్‌ల ఆరాధ్యదైవం లింగమంతుల స్వామి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 16 నుంచి 20 వరకు జాతర జరగనుందని కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కుశలయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు కుర్ర సైదులు యాదవ్, వీరబోయిన సైదులు యాదవ్, సిరపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి యాదవ్, చిన్న మల్లయ్య, దేవాదాయ శాఖ అధికారులు నగేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైద్రాబాద్‌ను జయప్రదం చేయండి



## రణపంగ కృష్ణ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ ఫిబ్రవరి 10న హైద్రాబాద్‌లో జరిగే మహాధర్నాని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 బడ్జెట్ ప్రజావ్యతిరేకమైందని కేవలం కార్పోరేట్లకు అనుకూలమైన బడ్జెట్‌గా ఉందని విమర్శించారు. ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాలలో వేలాదమంది కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# లింగ వివక్షత లేని సమాజం కొరకు మహిళలు పోరాటాలు చేయాలి




సూర్యాపేట, మేజర్‌న్యూస్ : లింగవివక్షత లేని సమాజం కోసం మహిళలు పోరాటం చేయాలని భారత జాతీయ మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐడబ్లు) రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవన్‌లో భారత జాతీయ మహిళా సమాఖ్య ప్రాంతీయ కౌన్సిల్ సమావేశం దంతాల పద్మరేఖ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా మహిళా సమాజాన్ని జాగృతం చేసేవిధంగా ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. సమాన హక్కుల కోసం పోరాటాలు చేయాలన్నారు. 11 మంది సభ్యులతో కూడిన ప్రాంతీయ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ప్రాంతీయ అధ్యక్షురాలుగా దేశగాని హేమలత, కార్యదర్శిగా పొదిల వెంకటమ్మ, గౌరవ అధ్యక్షురాలుగా అనంతుల మల్లేశ్వరి, ఉపాధ్యక్షులుగా దంతాల పద్మరేఖ, సహాయ కార్యదర్శిగా ఖమ్మంపాటి నాగమణి, మిగతా సభ్యుల్ని కౌన్సిల్, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, జాతీయ మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉపతల కోటమ్మ, దేవర మల్లేశ్వరి పాల్గొన్నారు.

# హాట్సాఫ్ సూర్యాపేట పోలీసు




సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయాలని ఆలోచనతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించే క్రమంలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ చేసిన ఇతరుల వాహనాలను మాత్రమే కాదు, తమ సిబ్బంది వాహనాలను కూడా వదిలేది లేదని పోలీసు పేరు గల ద్విచక్ర వాహనాన్ని ట్రాఫిక్ చాలానా వాహనం ఎక్కించి ఔరా అనిపించుకున్నారు. నిబంధనలు ఎవరికైనా నిబంధనలే అని తాము మరోసారి వృత్తి నిబద్ధతను కనబరిచారు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు దీంతో పట్టణ ప్రజలు శభాష్ అంటున్నారు.

# భవననిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియూ మండల అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు కోరారు. శనివారం మండల కేంద్రంలోని సిఐటియూ కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న భవన నిర్మాణ కార్మికుల స్థితిగతులు మారడం లేదన్నారు. అరకొర పనులకు ఇసుక అందుబాటులో లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు ఉపేందర్,నరహరి, వెంకన్న,నాగరాజు,వెంకటేశ్వర్లు,గోపి,సైదా,హుస్సేన్, రాజు పాల్గొన్నారు.

# ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో విహారయాత్ర



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులను హైదరాబాద్ శంషాబాద్ సమీపంలోని ఎస్కేప్ వాటర్ పార్క్ టూర్ తీసుకెళ్లారు. ఈ టూర్ ప్రోగ్రాంలో అకాడమిక్ డైరెక్టర్ కాజా నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం, అధ్యాపకులు శంకర్, నరసింహ, సత్యనారాయణ, పీఈటి రమేష్, కలమ్మ, స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ కాజా నవాజ్ మాట్లాడుతూ ఇలాంటి విహారయాత్రలు చేయడం వలన విద్యార్థులకు బయటి ప్రపంచం గురించి అవగాహన ఉంటుందని వారు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

## మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్త నాగరాజు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గుర్రంపోడు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని,పదేళ్లుగా కుంటుపడిన అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని పరుగులు పెట్టిద్దామని ఆయన అన్నారు. యువ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పరితపిస్తున్నాడని, నిత్యం వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ అన్ని రంగాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని ఆయన అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, గ్రామాలు సమస్యలకు నిలయంగా మారాయని ఆయన అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేస్తే దున్నపోతుకు గడ్డి వేసి మేపిన చందం అవుతుందని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకుపోతుందని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎన్నికల్లో చురుగ్గా పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఇటీవల అన్నారం గ్రామానికి చెందిన తండా రాజయ్య అకస్మాత్తుగా తాటి చెట్టు పై నుండి జారిపడి అక్కడికక్కడే మరణించిన విషయం తెలుసుకున్న సూర్యాపేట జిల్లా గౌడ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఆ కుటుంబాన్నికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి పదివేల రూపాయలు అందజేశారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్.వి.హాస్పిటల్ యాజమాన్యం 10 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బెల్లంకొండ రామ్మూర్తి చిత్తలూరు యాదగిరితో పాటు జిల్లా కమిటీ మెంబర్లు, తుంగతుర్తి డివిజన్ కమిటీ మెంబర్లు, గౌడ సంఘం నాయకులు, గుండగాని రాములు గౌడ్, పులుసు వెంకటనారాయణ గౌడ్, పులుసు వెంకన్న గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : తల్లిని కోల్పోయిన స్నేహితునికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. మోత్కూర్ మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన బాసోజు ఉపేంద్రాచారి తల్లి భాగ్యమ్మ ఇటీవల మృతి చెందగా 7వ తరగతి బ్యాచ్ స్నేహితులు రూ.20 వేల ఆర్థిక సాయాన్ని శనివారం స్నేహితునికి అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లు చిన్న రమేష్, పైళ్ల నరేందర్ రెడ్డి, బిల్లకంటి శివశంకర్, చేబెల్లి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విజయోత్సవ సంబరాలు



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : ఢిల్లీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వెల్లడించిన ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల శనివారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకుని విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పత్తిపాటి విజయ్ ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సాల గోపి, తమ్మిశెట్టి ప్రదీప్,తమ్మిశెట్టి సాగర్, బండారు సాయి, నాగరాజు, రాజా, నాగార్జున, అఖిల్ పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** ఢిల్లీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వెల్లడించిన ఎన్నికల ఫలితాల్లో



భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల శనివారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ సంక్షేమం, ప్రజాహితమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బిజెపిని అక్కున చేర్చుకున్నారన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు పొలిశెట్టి అంజయ్య, రామినేని కృష్ణయ్య, నాయకులు చిత్తలూరి సోమయ్య, యడవల్లి బాటసారి, బొమ్మ బాలకృష్ణ, అనంత గురవయ్య, నర్సింగ్ నాగసైదులు, తాళ్ల నరేష్, మోదాల గంగాధర్, గంద్ర వెంకటరెడ్డి పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** ఢిల్లీలా బీజేపి గెలుపుపై బిజెపి శ్రేణుల్లో సంబరాల ఁజరుపుకున్నారు.



ఈ సందర్భంగా తిరుమలగిరి చౌరస్తాలో బీజేపి నాయకులు బాణాసంచాలు పేల్చి సిట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తిరుమలగిరి బిజెపి పట్టణ అధ్యక్షులు మేకలశ్రీనివాస్ మాట్లాడుతూడీల్లీప్రజలసంక్షేమ పథకాలను, దేశ అభివద్దిని చూసి 27సంవత్సరాలయర్వాఢీల్లీగడ్డపైభీజెపినిగెలిపించారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలొ బిజెపిగాలుపుఖాయమనిధీమావ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలొ దీన్ దయాల్, మూల వెంకటరెడ్డి, బంగారు స్వామి,బొల్లు మాల్లయ్య యాదవ్, హనుమంతు, హరీష్ తదితరులు పాల్గోన్నారు.

**మోత్కూర్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా శనివారం బిజెపి పట్టణ శాఖ అధ్యక్షురాలు చాడ మంజుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను చూసి ఢిల్లీ ప్రజలు బిజెపికి అవకాశం కల్పించారని, వారికి మోత్కూర్ పట్టణ శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా కాషాయ జండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షుడు దీటి సందీప్, నాయకులు సజ్జనం మనోహర్, చేకూరి మల్లేష్, జినుకల దశరథ, కొణతం శ్రీకాంత్ రెడ్డి, అన్నెపు సత్యనారాయణ, నర్సింగ్, మహేష్, మహిళా మోర్చా నాయకురాలు ఏషబోయిన రమణ, బొడిగ మంజుల, స్వీటీ, కృష్ణ, బద్దం విజయకుమార్ రెడ్డి, సందీప్, సతీష్ పాల్గొన్నారు.



**చండూరు :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 27 సంవత్సరాల తర్వాత గెలిచిన



సందర్భంగా చండూరు మండల కేంద్రంలో బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. తదనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ అవినీతిలో కూరుకుపోయిన అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు తగిన చెప్పారని, దేశమంతటా బీజేపీ గాలి వీస్తోందని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుందని గ్రహించిన ఢిల్లీ ప్రజలు బీజేపీ ని గెలిపించారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా గెలుపు బీజేపీదే అని, రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపర్తి యాదగిరి, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, తడకమల్ల శ్రీధర్, ఇరిగి ఆంజనేయులు, సోమ శంకర్, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, సీనియర్ నాయకులు చెనగాని శేఖర్, భూతరాజు స్వామి, మన్నెం ప్రవీణ్, పులిజాల రవీందర్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు దోటి శివ యాదవ్, యువ మోర్చా జిల్లా నాయకులు వేముల పవన్, బూత్ అధ్యక్షులు నలపరాజు సత్తయ్య, చిట్టిప్రోలు వెంకటేశం, చేరిపల్లి కృష్ణ, ఆవుల అశోక్ యాదవ్, గన్నవరం నాగరాజు, నాయకులు దోటి నవీన్, కడారి నర్సింహ, నవీన్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ మండల అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్, కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఆ ఈ కార్యక్రమంలో కంచర్ల గోవర్ధన్ రెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి,పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు, ఆలే చిరంజీవి, బత్తుల జంగయ్య, పాలకూర్ల జంగయ్య, దాసోజు బిక్షమాచారి, రమణ గోని దీపిక,పిల్ల బుచ్చయ్య, చినుకని మల్లేశం యాదవ్,నల్ల అంజయ్య, కట్ట కృష్ణ, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, కడవేరు పాండు, వనం ధనంజయ, చేకూరి ప్రభాకర్, చికూరి వెంకటేశం, పెద్దగోని జంగయ్య,అమృతం దశరథ, నల్ల శివప్రసాద్ కొండాపురం దుర్గయ్య, పర్నె శ్రీనివాస్ రెడ్డి, మల్లిగె రవి, ప్రవీణ్,ఇటుకల దామోదర్ రెడ్డి బత్తుల మహేష్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

***భూదాన్‌పోచంపల్లి :*** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా శనివారము బిజెపి పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్, మండల అధ్యక్షుడు గుండ్ల రాజు ఆధ్వర్యంలో భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాల్చి, విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ హాజరై మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆశయాలు, ఆయన చేసే పనులను, ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీని గెలిపించారన్నారు. అదేవిధంగా ప్రధాన మంత్రి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఇచిన్న మాటను నెరవేరుస్తూ వస్తున్నారని ఢిల్లీ ప్రజలు బిజెపిని గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చోక్కారెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు తండ రమేష్, ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి పల్లెకాడి



బసవయ్య, పోచంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, ఏలే శ్రీను, సీనియర్ నాయకులు సిహెచ్ బిక్షపతి, సీత లక్ష్మయ్య, ఎర్ర లక్ష్మణ్, రూరల్ కార్యదర్శి గంగాదేవి విజయ్ ముదిరాజ్, ఇడమోని అంజి యాదవ్ టౌన్ బీజేవైఎం అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, సిద్దు, మనీష్, బంగారంరాజు చంద్రహాసన్, రవీందర్ రెడ్డి, చెరుకు రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మోతే, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని నామవరం జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ లో1999-2000 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం రాఘవాపురం ఎక్స్ రోడ్‌లోని పిఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు చేసుకొని సంతోషంగా గడిపారు. నామవరం గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో సిరపడి న వారు అందరూ హాజరై నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన యాదగిరి, గోవర్ధన్ రెడ్డి, నర్సిరెడ్డి, ఖజాలను సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ25 సంవత్సరాల తరువాత మమ్మల్ని గుర్తుపెట్టుకుని ఆహ్వానించి గత తీపి జ్ఞాపకాలను ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి, విద్యార్థులు ఉన్నత స్థానాలలో స్థిరపడడం సంతోషదాయకమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను మర్చిపోకుండా గుర్తుపెట్టుకుని సన్మానించడం గురువులపై వారికున్న గౌరవానికి నిదర్శనం అన్నారు. నామవరం గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో చదువుకున్న అనేకమంది వివిధ స్థాయిల్లో స్థిరపడ్డారని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలు, పూల మాలలు తో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మట్టిపల్లి సైదు లు, భయ్యా గంగరాజు, కోలా కృష్ణ, కారింగుల వెంకన్న, బర్ల చౌదరి, ఝాన్సీ, జ్యోతి, నళిని, స్వాతి, తహసీ న్, రేణుక, రవి, నూర్జహాన్, శైలజ, రమేష్, జానయ్య, బిక్షం, రమాదేవి, జగదీష్, నవీన్, నాగయ్య, సునీత, తిరుపతయ్య, విద్యాసాగర్, నాగరాజు, వెంకన్న, మయూరి పాల్గొన్నారు.

# రోడ్లు ఊడ్చి రైతుల వినూత్న నిరసన

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువులు నీటితో నింపాలని డిమాండ్ చేస్తూ మండలానికి చెందిన రైతులు జేఏసీగా ఏర్పడి గత 3 వారాలుగా రోజుకో పద్ధతితో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యేను కోరారు. శనివారం మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద రైతులు చీపుర్లు పట్టి రోడ్లు ఊడ్చి తమ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోయి, పంటలు ఎండిపోతున్నాయని గొలుసు కొట్టు చెరువులకు నీటిని విడుదల చేసి ఇక్కడి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఉట్కూరి అశోక్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బెడిదే వీరేశం, బెడిదే కృష్ణ, చిగుళ్ల బీరయ్య,మెండు భగవాన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, చలమలపల్లి లక్ష్మణ్, పుల్లయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే కుంభం జన్మదిన వేడుకలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బర్త్ డే సందర్భంగా జగ్జివన్ రామ్‌చౌరస్తాలో బ్లడ్ డొనేషన్ క్యాంపును యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఏడుమేకల మహేష్ సురుపంగ చందు జంగిటి వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. క్యాంపును మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, తంగళ్ళపల్లి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రారంభిచిన్నారు. ఇట్టి బ్లడ్ క్యాంపులో 81 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంఎల్ఏ అనిల్ రెడ్డి జన్మదిన సందర్భంగా, బోనగిరి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగానే ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించడం జరిగిందని, ఇటి బ్లడ్ క్యాంపులో బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి రక్త దాతలందరికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చల్లగురుగుల రఘుబాబు గారి ఆధ్వర్యంలో సంచులను పంపిణీ చేయడం జరిగిందని,అనిల్ రెడ్డి ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని అనిల్ రెడ్డికి ఐశ్వర్య ఆయురారోగ్యాలు కలగాలని, భగవంతుడు ఆశీర్వదించాలని, ఇంకా పది పదిహేను సంవత్సరాలు భువనగిరి శాసనసభ్యులుగా కొనసాగాలని,ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాను కుంట్ల బాబురావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కైరంకొండ వెంకటేష్,వడిచర్ల కృష్ణ యాదవ్, ఎండి సలావుద్దీన్,పడిగల ప్రదీప్, ఎండి మజాహర్, చల్లగురువుల రఘుబాబు, శెట్టి బాలయ్య యాదవ్, డాకూరి ప్రకాష్, దేవరకొండ నరసింహ చారి, దర్గాయి హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, సయ్యద్ ముల్తానిషా, కుక్క దుగ సోమయ్య, తాడూరి నరసింహ, కాలియా స్వాతి, నాగరాజ్, అందే జ్యోతి, శిరీష, ఎండి సిరాజ్,పోకల యాదగిరి, కూర వెంకటేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భువనగిరి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఏరియా ఆసుపత్రిలో ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో



ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా పేద రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. బడుగు బలహీన వర్గాల పేదల మైనార్టీల ఆశాజ్యోతి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సేవా తత్పరుడు ఆపదల ఉన్నవారికి నేనున్నా నంటూ ప్రజల హృదయాల్లో నిలిచిన బోనగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్ర మాలను చేపట్టి పేద రోగుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో పేద రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబండ వర్గాల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. భువనగిరి నియోజకవర్గం లో గత ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం లేని లోటును భువనగిరి నుండి కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించి చరిత్ర సృష్టించారని అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో తాగునీరు సాగునీరుకు పదవిలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి సాగునీరుకు అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడని పేదల పక్షపాతిగా ఆపదలో నేనున్నానంటూ ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప మానవతా వారిని అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు జరుపుకోవాలని ఆయురా రోగ్యాలతో జీవిస్తూ జీవిత కాలంలో భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని, శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి, స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి, మచ్చ గిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ కమిటీ చైర్మన్ పులిగిల్ల బాలయ్య, మండల మైనార్టీ నాయకులు మహమ్మద్ షానూర్, మచ్చ నరసింహ, తంగళ్ళపల్లి శ్రీనివాస్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తా



వద్ద శనివారము యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గ్యార సందీప్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మోటే రజిత రాజు, భోగ భానుమతి విష్ణు, టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగూరి పాండు, కుక్క కుమార్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కుక్క బాల నరసింహ,యూత్ కాంగ్రెస్ నాయకులు సిత సుధాకర్, జీనుకల జయసూర్య, చేరాల సుధీర్, చేరాల మహేందర్, శ్రీకాంత్,గంగాదేవి మహేష్, పెంట నవీన్, ఎన్‌యుయుఐ టౌన్ అధ్యక్షులు కుక్క అరుణ్ పాల్గొన్నారు.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్దాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. "కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ "ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృా ఎష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్దాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

***"జన గణ మన అధినాయక జయహే!***
***భారత భాగ్యవిధాతా!***
***పంజాబు సింధు, గుజరాత, మరాఠా***
***ద్రావిడ, ఉత్కళ, వంగ!***
***వింధ్య, హిమాచల, యమునా గంగ***
***ఉచ్ఛల జలధితరంగ!"...***

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంసృ్కతిక ముఖచిత్రాన్ని హృద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందడు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంసృ్కతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని "ప్రతిజ్ఞ" చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. "ఒకే దేశం.. ఒకే భాష" అంటూ బీజేపీ అధ్యక్షుడు, హౌం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది.

"హిందీ దివస్" సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంసృ్కతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని "భారత యూనియన్"గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు "ఒకే దేశం ఒకే భాష" అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృ భాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంసృ్కతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము పుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!?

అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంసృ్కతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ నోరు మెదపకపోవడం విచారకరం.

రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రజలు ప్రధానంగా మాట్లాడే 22 అధికార భాషల్లో హిందీ కూడా ఒకటన్న విషయాన్ని మరుగునపెట్టి.. హిందీ ఒక్కటే జాతీయ భాష అన్న అబద్ధాన్ని నెత్తిన పెట్టుకుని ఊరేగజూస్తున్న పరివారానికి అడ్డుకట్ట వేయకపోతే జరుగబోయేది సాంసృ్కతిక విధ్వంసమే. అది చరిత్రనే కాదు, భవిష్యత్తునూ మంటగలువుతుంది. ఇది అమిత్‌షా బృందానికి తెలియనిదేమీ కాదు. తెలిసీ ఎందుకు చేస్తున్నారంటే.. వారికి కావల్సింది కూడా అదే కాబట్టి. మౌలికంగానే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లది భారతీయ సాంసృ్కతిక వైవిధ్యానికీ, చారిత్రక నేపథ్యానికీ, భిన్న జాతుల, మతాల సహజీవన సౌభ్రాతృత్వానికీ విరుద్ధమైన భావజాలం.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో విజ్ఞాన ప్రదర్శన (నాలెడ్జ్ ఎక్స్‌పో)







జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : శ్రీకృష్ణ నగర్ శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన( నాలెడ్జ్ ఎక్స్పో )కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఎంపీ సెర్టిఫైడ్, పిఎంఐ యూఎస్ఏ గౌరవ్ బన్సాల్ , పాఠశాల చైర్ పర్సన్ భవాని శంకర్, శిరీష శంకర్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ కి సంబంధించి ఎన్నో కొత్త కొత్త పరిశోధనలు చేసి ఉత్సాహాన్ని కలిగించారు. సైన్స్ ఒక్కటే కాదు యుఎన్ఓ కి సంబంధించి విద్యార్థినీ విద్యార్థులు చక్కటి ప్రదర్శన ఇచ్చారు. తెలుగు, ఇంగ్లీష్ ,హిందీ భాషకు సంబంధించిన విజ్ఞానాన్ని ప్రదర్శించారు. కరాటే, యోగ , ఏరోబిక్ ,స్కాట్స్ అండ్ గైడ్స్ ఆర్ట్ గ్యాలరీ, ఫుడ్ కి సంబంధించి విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించారు. పిల్లల్లో ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి యాజమాన్యం ఎంతో కృషి చేసింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను ప్రశంసించారు.

## ఘనంగా డాక్టర్ కేవీ పుట్టినరోజు వేడుకలు..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి 73వ పుట్టినరోజు వేడుకలు మాసబ్‌ట్యాంక్ కేవీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. వివిధ కళాసంస్థలు, స్వచ్ఛంధసంస్థల ప్రతినిధులు గుదిబండి వెంకటరెడ్డి, వీవీరాఘవరెడ్డి ,సంజయ్, పాలపర్తి సంధ్యారాణి,రఘుశ్రీ, రామచంద్రరావు,రవిశాస్త్రిలతో పాటు నగరంలోని సాంస్కృతిక పాత్రికేయులు, కళాకారులు, గాయనీ గాయకులు,భూదేవి తదితరులు హాజరై డా.కేవీని ఆత్మీయంగా సత్కరించారు.గాయకుడు మోహన క్రిష్ణ పాల్గొన్నారు. పాటలు పాడారు. శుభాకాంక్షలను తెలిపారు. పూలబోకేలు, శాలువాసత్కారాలు, వేదమంత్రాల మధ్య డా.కేవీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. డా.కేవీ దంపతులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. దివ్యాంగులకు ఈ సందర్భంగా కిట్స్‌ను అందించారు.

## సత్తా చాటిన భారత పారాసైక్లిస్టులు




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : హైదరాబాద్, ఫిబ్రవరి 2025: థాయ్‌లాండ్‌లో జరిగిన ఆసియా రోడ్ పారాసైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత పారాసైక్లిస్టులు అద్భుత విజయాలు సాధించారు. భారత్ నాలుగు పతకాలు కైవసం చేసుకుని అంతర్జాతీయ వేదికపై సత్తా చాటింది. మహిళల సీ2 విభాగంలో జ్యోతి గడేరియా స్వర్ణ పతకం గెలుచుకున్నారు. అర్షద్ షేక్, ప్రశాంత్ అర్కల్ రజత పతకాలు, జలాలుద్దీన్ అన్సారి కాంస్య పతకం సాధించారు. ఈ విజయాల్లో కోచ్ ఆదిత్య మెహతా మార్గదర్శకత్వం, ఆదిత్య మెహతా ఫౌండేషన్ మద్దతు కీలకమైంది. భారత పారాథ్లెట్లు 2028 పారాలింపిక్స్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహనా నడకను నిర్వహించిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్

### జెండాను ఊపి వాక్ థాన్ ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సి వి ఆనంద్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఫిబ్రవరి 4 వ తేదీ ప్రపంచ క్యాన్సర్ దినాన్ని పురస్కరించుకొని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్సిస్టిట్యూట్ వారు నెలంతా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా శనివారం ఉదయం క్యాన్సర్ వాక్ థాన్ నిర్వహించారు. సరిగ్గా ఉదయం 6 గంటలకు హాస్పిటల్ ఆవరణలో వాఖ్ థాన్ ప్రారంభమైంది. పోలీస్ కమిషనర్ సి వి ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి వాక్ థాన్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 25 సంవత్సరముల క్రితం తాను హైదరాబాదులో డి సి పి గా పని చేసే సందర్భంగా ప్రారంభోత్సవతాన్ని జరుపుకున్నదని గుర్తు చేసుకొన్నారు. నాటి నుండి నేటి వరకూ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ విజయవంతంగా 25 సంవత్సరములు పూర్తి చేసుకొని దినదినాభివృద్ధి చెందిందని అన్నారు. నేడు పలు రకములైన కాలుష్యాల కారణంగా నేడు మనం తింటున్న ఆహారం కూడా కాలుష్యరహితమని చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో క్యాన్సర్ ఎవరికైనా ఎపుడైనా రావచ్చని అందుకే రాకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అనంతరం కార్యక్రమంలో సీఈఓ డా. కె




కృష్ణయ్య మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి మాసమంతా పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. దీంతో పాటూ హాస్పిటల్ 25 సంవత్సరములు పూర్తి చేసుకొంటున్న సందర్భంగా రోగులకు సదుపాయాలను అందుబాటులోనికి తీసుకొని వస్తున్నామని వెల్లడించారు. ప్రతి ఏటా నిర్వహించే ఉచిత వ్యాధి నిర్ధారణ శిబిరంతో పాటూ ఈ సంవత్సరం మహిళలలో ఎక్కువగా కనిపించే గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్) నివారణకు ఉపయోగపడే ప్రత్యేక వ్యాక్సిన్ ను ఆడపిల్లలు, మహిళలకోసం అత్యంత తక్కువ ధరకు అంటే కేవలం 1500 లకు మాత్రే అందిస్తున్నామని ఈ సదుపాయాన్ని అందరూ ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరపు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ థీమ్ యూనైటెడ్ బై యూనిక్యూ ను ప్రస్థావిస్తూ ప్రతి వ్యక్తి క్యాన్సర్ వ్యాధి వచ్చినపుడు ప్రత్యేకంగా స్పందిస్తారనే విషయాన్ని గుర్తించుకొని చికిత్స లేదా ఇతరత్రా సహాయం అందించాలనే విషయాన్ని ప్రముఖంగా గుర్తుంచుకోవాల్సి ఉంటుందన్నారు. పలు కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు, హాస్పిటల్ సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, విద్యార్థిణులు పాల్గొన్న ఈ వాక్ థాన్ హాస్పిటల్ ఆవరణ నుండి ప్రారంభమైన నడక వడివడిగా జూబ్లీ చెక్ పోస్టుకు చేరుకొని తిరిగి హాస్పిటల్ అవరణలో ముగిసింది. ఈ కార్యక్రమంలో డా. ఫణి కోటేశ్వర రావు, డా. కల్పనా రఘునాథ్ లతో పాటూ పలువురు వైద్యులు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, విద్యార్థిణులు, పలువురు కార్పొరేట్ సంస్థల ప్రతినిథులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 14న, రాష్ట్ర బంద్ : మాల మహానాడు. వి ఎల్. రాజు

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు పూనుకోవడాన్ని నిరసి స్తూ ఈనెల 14న తెలంగాణా రాష్ట్ర బంధుకు, మలహానాడు పిలుపునిచ్చింది. జాతీయ మాల మహానాడు కార్యవర్గ సమావేశంలో, జాతీయ అధ్యక్షుడు డా. వి ఎల్ రాజు తెలంగాణ లోని మాలల కు పిలుపు నిచ్చారు. సమావేశం లో అయన మాట్లాడుతూ, రాజ్యాంగ మౌలిక సూత్రా లను సుప్రీం కోర్టు, రాష్ట్ర ప్రభుత్వం విస్మరిం ఛాయన్నారు. ఈ సందర్బంగా ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, జాతీయ అధ్యక్షులు, సుప్రీం కోర్టు న్యాయవాది. వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ ఎస్సి ల్లో సంచారజాతులు లేవని, అవి బీసీ కులాల్లో ఉన్నాయని, లేని జాతులకు ఎస్సి రిజర్వేషన్ లు ఎలా ప్రభుత్వం కేటాయించిందో తెలియాలన్నారు. వర్గీకరణపై, జస్టిస్ షమీర్ అక్తర్ నివేదికను ఆమో దించే ముందు, రాష్ట్ర ప్రభుత్వం, రాజ్యాంగ నిబంధనలు పాటించలేదన్నారు, జాతీయ ఎస్సి కమిషన్ ను, ఆర్టికల్ 338 ప్రకారం సంప్రదించకుండా, ఏక పక్షంగా ఎస్సి వర్గీకరణ కు పూనుకు న్నారని విమర్శించారు. ఆర్ ఎస్ ఎస్ అజెండాను అమలుచేయడం లో భాగంగా, భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మంద కృష్ణ మాదిగ కుట్రలు పన్ని, సామాజిక, రాజకీయ కుట్రలకు పాలుపడి మాదిగ కులస్థుల కు అత్యధికముగా రిజర్వేషన్ 9 శాతం కేటాయింపచేసుకుని, మాలలను తక్కువ జనాభా గా చూపి, మాలజాతిని అణిచి వేయడానికి సిద్ధం అయ్యారన్నారు. ఎస్సీ ల జాబితాలో మాదిగ. మాల కులాలకు ప్రత్యేకంగా ఉప కులాలు లేవని వడ్లమూరి గుర్తు చేస్తూ, 59 కులాలు ఎస్సీ జాబితా లో స్వతంత్ర గా ఉన్నాయన్నారు.జస్టిస్ షమీర్ అక్తర్ ఇచ్చిన నివేదిక అంతా మాదిగ పక్షం వైపు ఉందని ఆరోపించారు. సమ న్యాయం లేదన్నారు. 57 కులాలకు రిజర్వేషన్ లు కేటాయించకుండా, కేవలం మాదిగ. మాల ఉప కులాలు గా వర్గీకరణ చేసి మిగతా 57 కులాలకు కేటాంపుల్లో అన్యాయం చేసారన్నారు. గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగాల్లో మాలలను అడ్డుకోవడానికి, రోస్టర్ పాయింట్ కేటాయించారన్నారు.ఎస్సీ వర్గీకరణ పూర్తి స్థాయి లో మాదిగ లకు మేలుచేస్తూ, 58 కులాల కు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ద్రోహం చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడ్డారని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వం కాలరాచిందని. రాజ్యాంగం నిబంధనలను అవమానం చేసినందున. ఈ నివేదిక ను అమలు ను నిలుపుదల చేయాలని కోరుతూ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్. వి. ఎల్.



రాజు తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ లో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. మాల కులాల ఓటు తో గెలిచిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం. అదే మాలల ను నమ్మించి మోసం. దగా. ద్రోహం చేసారని ప్రకటించారు. మాలల భవిషత్ ను దెబ్బతీసి బానిసలుగా మార్చుకోవడానికి మనువాద పాలకులు. పార్టీ లు పునుకున్నరన్నారు. జరిగిన అన్యాయం పైన తెలంగాణ లోని యావత్ మాల జాతి రేవంత్ రెడ్డి సర్కార్ పైన తిరుగుబాటు కు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు లేదంటే బానిసత్వం తప్పదన్నారు. మాలలకు ద్రోహం చేసిన కాంగ్రెస్ ను. రేవంత్ రెడ్డి ని తెలంగాణ లో బొంద పెట్టాలని పిలుపు ఇచ్చారు. ఈ మీడియం సమావేశం లో మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావు మాట్లాడుతూ.. కోల్పోయిన హక్కులను సాధించికోవడానికి యావత్ మాల జాతి పోరాటం చేయాలని.. ఈ నెల 14 న నిర్వహించే తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని.. పెద్ద ఎత్తున నిరసన చేపట్టాలని.. సీఎం రేవంత్ రెడ్డి. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి. రాష్ట్ర మంత్రుల దిష్టి బొమ్మలను దహనం చేయాలని. వారిని అడ్డుకొని నిరసన తెలపాలని పిలుపు ఇచ్చారు. మాల మంత్రులు. మ్మెల్యే లు సీఎం రేవంత్ రెడ్డి కి పాలేరు లు గా మారిపోయారన్నారు. సొంత జాతి కి వెన్నుపోటు పొడిచారాని,వర్గీకరణ ను అడ్డుకుంటామని నమ్మించి మోసం చేసిన మాల ప్రజా ప్రతిని దులను నిలదీయాలని పిలుపు ఇచ్చారు. మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవేందర్ రావు. అల్ ఇండియా ఎస్సీ. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి నరేష్.
దళిత బహుజన పార్టీ %ఐదూ% నగర నాయకులు చిపర్తి సుబ్బారావు. పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బుంగా. జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# 12వ 10మంది కార్టూనిస్టులకు నగదు బహుమతుల ప్రదానం : జీవీఆర్

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీరమణాచారి 74వ జన్మదినోత్సవ వేడుకలను ఈనెల 12న బుదవారం సా.6గంటలకు త్యాగరాయగానసభ ప్రధాన ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ఛైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, ప్రధానకార్యదర్శి వీవీ రాఘవరెడ్డి ఓ పత్రికాప్రకటనలో పేర్కొన్నారు. హాస్యానందం కార్టూన్ పోటీలలో బహుమతి పొందిన కార్టూన్ విజేతలు 10మందికి ఒక్కక్కరికి రూ.3వేల చొప్పున నగదు పురస్కారాలను అందజేస్తామన్నారు. డా.కేవీరమణాచారి, పి.రామకృష్ణ(రైల్వే), డా.చల్లా రాజశేఖర్‌రెడ్డి, లంక లక్ష్మీనారాయణ, డా.రామరాజు శ్రీనివాసరావు, నిర్మలాప్రభాకర్, పి.రాము, బొమ్మన నరసింహారావు అతిథులుగా పాల్గొంటున్నారు. కార్టూన్ విజేతలు వీరే–అరుణ్, గోపాలకృష్ణకామేశ్, కశ్యప్, లేపాక్షి, మోహన్‌కుమార్, నాగిశెట్టి, ప్మ, శేషిరెడ్డి, కుస్‌మిత లకు బహుమతులను అందజేస్తారు. పెద్దూరి వెంకటరమణ కార్యక్రమ సమన్వయం చేస్తారు. నిర్మలాప్రభాకర్ నాట్యగురువు( కనకదుర్గ నృత్యవిభావరి డైరెక్టర్) శిష్యబృందంచే నృత్య విభావరి నిర్వహించనున్నారు. ఈమేరకు గుదిబండి వెంకటరెడ్డి, వీవీ రాఘవరెడ్డిలు తెలిపారు.

సూర్య



### శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళాశాల విద్యార్థులు

# సౌత్ జోన్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్స్‌కు ఎంపిక



భువనగిరి, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళాశాల భువనగిరికి చెందిన విద్యార్థులు సౌత్ జోన్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్స్‌కు ఎంపికయ్యారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఈ నెల 6, 7వ తేదీ లలోజరిగిన హ్యాండ్ వాల్ పోటీలలో కళాశాలకు చెందిన ఎం.శ్రీధర్ బీకాం ఫైనల్ ఇయర్, జి.నరేష్ బీకాం ఫైనల్ ఇయర్, రమేష్ భూక్య బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు తమిళనాడులోని పెరియార్ విశ్వవిద్యాలయంలో జరగబోవు సౌత్ జోన్ టోర్నమెంట్స్‌కు ఎంపిక కావడం కళాశాలకు ఎంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్ కొనియాడారు. ఈ పోటీలకు శిక్షణను అందించి సౌత్ జోన్కు ఎంపిక కొరకు కృషి చేసిన వ్యాయామ అధ్యాపకుడు బి.పాండురంగంని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేష్ అభినందించారు. ఎంపికైన క్రీడాకారులను, వ్యాయామధ్యాపకుడిని కళాశాల సిబ్బంది కే.కృష్ణయ్య, పి.బాల్‌రెడ్డి, డాక్టర్ ఎన్.సత్యనారాయణ, కనక బాలరాజు, రామకృష్ణ, ఎన్.సుధా, డాక్టర్ బి.జగన్నాథ్ శశికిరణ్, కె.పవన్ కుమార్ అభినందనలు తెలిపారు.

# మండల స్థాయిలో ద్వితీయ బహుమతి రావడం అభినందనీయం

### – ప్రముఖ వ్యాపారవేత్త నేరటి స్వామి(బాలు)

### – గెలుపొందిన క్రీడాకారులకు ఘన సన్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల స్థాయిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో సింగారం గ్రామానికి ద్వితీయ బహుమతి రావడం అభినందనీయం అని ప్రముఖ వ్యాపారవేత్త నేరటి స్వామి (బాలు) అన్నారు. నల్లగొండ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కబడ్డీ పోటీలు శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన కబడ్డీ ఫైనల్ మ్యాచ్ లో సింగారం గ్రామానికి చెందిన క్రీడాకారులు ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా సింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాస ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. యువత క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం ద్వితీయ బహుమతిని సాధించిన సింగారం గ్రామం కబడ్డీ టీం సభ్యులను ఘనంగా శాలువాలతో సన్మానించి, పూల బొకే ఇచ్చి కప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగారం గ్రామం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, మాజీ సర్పంచులు కోడి చంద్రయ్య, పోగుల జానకి ప్రకాష్, ఉప్పునూతల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమగోని రమేష్, కుంభం భూపాల్ రెడ్డి, జిల్లా వెంకటేశ్వర్లు, కుంభం లక్ష్మారెడ్డి, ఎన్ఎస్ యుఐ మండల నాయకులు సోమగోని నవీన్, ఇండ్ల నాగరాజు, కట్టుముల్ల వెంకటరెడ్డి, నకరికంటి చిన్న ముసలి, జిల్లా సుఖేందర్, క్రీడాకారులు నకిరికంటి సాయి, ఉప్పునూతల శ్రీశైలం, నేరటి నగేష్, ఉప్పునూతల సత్యనారాయణ, జినుకుంట్ల రాకేష్, కుంభం మహేందర్ రెడ్డి యంపల్ల పరమేష్, ఉప్పునూతల లింగస్వామి పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

### మండల విద్యాధికారి అంజయ్య





చింతపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థి చదువుతోపాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలి అని మండల విద్యాధికారి అంజయ్య అన్నారు. శనివారం చింతపల్లి మండలంలోని గడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పిఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి అంజయ్య పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సత్ప్రవర్తన కలిగి ఏకాగ్రతతో కష్టపడి చదవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పిఆర్‌ఆర్ ఫౌండేషన్ విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థుల కోసం లాస్ట్ మినిట్ ఇలాంటి రివిజన్ బుక్ విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థుల అభివృద్ధి కోసం ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ఇలాంటి ఆలోచన చేయడం అభినందనీయమని వారు అన్నారు. భవిష్యత్తులో ఫౌండేషన్ మరింత అభివృద్ధి చెంది విద్యతోపాటు, విద్యార్థుల సామాజిక మార్పు పైన అనేక కార్యక్రమాలు కూడా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగాజి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వింజమూరులో విద్యార్థులకు అందించిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ విద్యార్థులు రివిజన్ చేసి మంచి మార్కులు సాధించి గమ్యం వైపు ప్రయాణించాలని అన్నారు. విద్యకు పేదరికం లేదని, నైపుణ్యం ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సులువుగా సాధించవచ్చు అని, దానికోసం విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరాలంటే, ఇష్టంగా చదివి, చరిత్రను చదివే వారిలా కాకుండా, చరిత్రను సృష్టించే వారిలాగా తయారు కావాలని అన్నారు. విద్యార్థులు కలలు కనాలి, వాటిని సాకారం చేసుకున్న దిశగా పయనించాలని, దానికోసం పి.ఆర్.ఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని, గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రారంభమైన ఫౌండేషన్ 500 పుస్తకాలతో ప్రారంభమై నేడు 3000 పైచిలుకు మెటీరియల్ తో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకుని పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఇచ్చే ఫలితాలను బట్టి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, పి.ఆర్.ఆర్ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలలో ప్రత్యక్షంగా పరోక్షంగా చాలామంది మేధావులు ఉద్యోగస్తులు ప్రోత్సానందిస్తున్నందుకు వారికి ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి అంజయ్య పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, వాణి, శ్రీలత, వింజమూరు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఎం.డి.మొహమ్మద్దీన్, లక్ష్మీకుమారి, ఫౌండేషన్ నెంబర్ ఆరేకంటి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

కోదాడ, మేజర్‌న్యూస్ : నవోదయ విద్యాలయల్లో 9, 11 తరగతుల మిగులు సీట్ల ఖాళీల భర్తీకై ప్రవేశ పరీక్షను శనివారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 240 మందికి గాను 181 మంది విద్యార్థులు, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 240 మందికి గాను 182 మంది విద్యార్థులు, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డిలో 274 మందికి గాను 216 మంది మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుఅయ్యారని తెలిపారు.

### ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి

# ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి

### ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ నీటిని అధికంగా విడుదల చేసి చివరి ఆయకట్ట వరకు నీరంధించి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేల కొద్ది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండిద్దామంటే కాలువ నీరు రాక భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోయి రైతులు అప్పుల కుప్పలో కూరుకు పోతున్నారన్నారు. ఎస్సారెస్పీ కాలువ నీటి ద్వారా వేలాది ఎకరాల భూములలో వరినట్లు వేశారని ఆ వరి నాట్లు పూర్తయిన నాటి నుండి ప్రభుత్వం నిబంధన ప్రకారం వారం విడిచి వారం పొంటెలు పెట్టిన కూడా నీరు రావడం లేదనీ, దీనితో పంట పొలాలు ఎండి పశువులు, గొర్లు మేపుతున్న పరిస్థితి రైతుకు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను, అప్పుల కోరల్లో పడుతున్న రైతాంగాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. లేని క్రమంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వం పైన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బోలగాని రమేష్, బాణాల వెంకటరెడ్డి, ఉప్పల సైదులు, పంతం శీను, బోలగాని ఉప్పలయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

### కాంగ్రెస్ పురపాలక అధ్యక్షులు

### సుర్వి నరసింహ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఎల్లంబావి స్థానిక ఎన్నికల ఇన్చార్జిలు, చౌటుప్పల్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెరుకు లింగస్వామి గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఎల్లంబావి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్ సీనియర్ నాయకులు చెరుకు లింగస్వామి గౌడ్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలు గడప గడపకు తీసుకెళ్లాలని అన్నారు. పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే కార్యకర్తల పని చేశారో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచి అభ్యర్థులు గెలుపు కోసం అదే పటిమతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.